www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -198 సోమవారం30 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే

### కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుంది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**'పింక్ పవర్ రన్ 2024'కుముఖ్యఅతిథిగా హాజరైన సిఎం**

హైదరాబాద్ ప్రజావినికిడి,: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'పింక్ పవర్ రన్ 2024' కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి పౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. **మిగతాది 4లో...**

## బుల్డోజర్లను అడ్డుకునేందుకు

# న్యాయపోరాటం

- హైడ్రా డ్రామాకు ప్రజలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు
- బాధితులకు అండగా ఉంటామని బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్‌రావు భరోసా
- గంధంగూడ, బైరాగిగూడ మూసీ రివర్‌బెడ్ పరిధిలోని బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు




నార్సింగి: హైదరాబాద్ ప్రజావినికిడి,: కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలపై హైడ్రా అనే డ్రామాతో పేదల ఉసురుపోసుకుంటున్నారని టిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గండిపేట మండలంలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గంధంగూడ, బైరాగిగూడ మూసీ రివర్‌బెడ్ పరిధిలోని హైడ్రా బాధితులను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, టేశీనివాస్ యాదవ్, అలీ, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, మధుసుదనాచారి, కౌశిక్‌రెడ్డి, ముఠా గోపాల్, నరేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డిల బృందం, నాయకులు కలిసి పెద్ద ఎత్తున నిరసన తె లుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇం ద్రారెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయం అమలవుతుందన్నారు. బిఆర్ఎస్ పేదల పక్షాన నిలబడి పోరాటం చే స్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పేదవా డి రక్తం, వారి కన్నీళ్ల మీద మూసీ నది సుందరీకరణ చే యటానికి సిద్ధమయ్యారన్నారు.

మిగతా 4లో.

## ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాల భర్తీ..



**మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 29,త్వరలో టీజీఎస్ ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అందుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంస్థలో మిగిలిన ఖాళీలను సైతం భర్తీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ, కారుణ్య నియామకాలపై దృష్టి పెడతామన్నారు.

మిగతా 2లో.

## సామాన్యులకు మేలు జరిగేలా

# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

**33 జిల్లాల తహశీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి..**

- అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కావొద్దు
- కలెక్టర్ అనుమతితోనే తహశీల్దార్ల పై కేసులు నమోదు చేయాలి
- రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్
- తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం
- ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం..



ప్రజావినికిడి,(షామీర్ పేట):సెప్టెంబర్ 29 (నల్సార్ యూనివర్సిటీ) తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని,జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని,ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందన్నారు.

మిగతా 2లో.



## మూసీ మార్కింగ్ నిలిపివేత..

2లో.



## హైదరాబాద్ మెట్రో రెండోదశ పనులకు గ్రీన్ సిగ్నల్..

## లీగల్ నోటీసు పంపిస్తే

# మాట్లాడడం ఆపేస్తానా?

**సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం**

హైదరాబాద్ ప్రజావినికిడి,: బావమరిదితో లీగల్ నోటీసు పంపితే మీ చట్టవిరుద్ధమైన దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తానని అనుకుంటున్నారా?అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. 'బావమరిదికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోం.ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న శాఖ ఆయన బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం. ఆ చిన్న కంపెనీ గత రెండేళ్లుగా రూ.2 కోట్ల లాభం మాత్రమే ఆర్జించింది. ఈ విషయంలో దిల్లీలో ఉన్న మీ భాజపా దోస్తులు కూడా మిమ్మల్ని కాపాడడం కష్టమే. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లను ముఖ్యమంత్రి ఉల్లంఘించిన మాట నిజం.మీరు ఆదర్శ్ కుంభకోణంలో మాదిరిగా దొరికారు. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయతీగా ఉంది. మీకు రాజీనామా తప్పదు' అని కేటీఆర్ పేర్కొన్నారు.



## ప్రజల ఆస్తులు

# కాపాడేందుకు ఉద్యమిస్తాం

**పేదల ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



హైదరాబాద్ ప్రజావినికిడి,: 'భారాస ప్రభుత్వ హయాంలో కలెక్టరేట్లు, ఫైర్‌స్టేషన్ల నిర్మాణాల పేరిట పేదల స్థలాలను అన్యాయంగా లాక్కున్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టాక పెద్దలు ఆక్రమించిన భవనాలను కూలుస్తారని భావిస్తే.. పేదల ఇళ్ల కూల్చివేతలపై దృష్టిసారించారు. ఇదే ఇందిరమ్మ రాజ్యమా?' అని ప్రభుత్వాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.సర్కారు వైఖరి కారణంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ దెబ్బతిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతి పాలైందని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు భాజపా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తుందన్నారు. ఇకపై ఇళ్లపైకి బుల్డోజర్ వెళ్లాలంటే తొలుత భాజపా కార్యకర్తలను దాటాల్సి ఉంటుందని.. ప్రజలకు తమ పార్టీ రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

మిగతా 2లో.







# సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

(మొదటి పేజి తరువాయి)
షామీర్ పేట లోని నల్సార్ లా యూనివర్సిటీలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రి ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని మరింత వేగం పెరగాలని అన్నారు. ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలి,వారి సమస్యలను పరిష్కరించాలి. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనది. అందులో తహశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనది. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది. ఈ విభాగం సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు,ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా, లేదా అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు.రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు,పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పేదసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుంది.వీధి విధానాలు రూపొందిస్తుంది. దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు పని చేయాలి.కలెక్టర్ నుండి అనుమతి తీసుకున్న తర్వాతే తహశీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా రాష్ట్ర డీజీపితో చర్చించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచింది కానీ,దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని, చేసిన వాటిలో మౌళిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని అవసరమేరకు సిబ్బందిని కూడా నియమించలేదని వీటిని దృష్టిలో పెట్టుకుని తహశీల్దార్ల కార్యాలయాలలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు,కోర్టు ఖర్చులు,అద్దె భవనాలు,అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్ల బదిలీలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి అత్యంత కీలకమైనదని ఈ శాఖ బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలనుంచి పెండింగ్ లో ఉన్న 300 మంది ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ ఫైళ్లను మంత్రి క్లియర్ చేశారని వెల్లడించారు. సుధీర్ఘంగా జరిగిన ఈ సమేవేశంలో దాదాపు రెండు గంటలపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చిన తహశీల్దార్లు గత ప్రభుత్వంలో ఎదురైన సమస్యలను వాటి వల్ల ప్రజలు ఎదురుకొన్న ఇబ్బందులను భవిష్యత్తులో ఏ విధంగా చేస్తే బాగుంటుందని పలు అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు.ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు ఐఏఎస్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చి రెడ్డి,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రాములు,ప్రధాన కార్యదర్శి రమేశ్,ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తు తీసేసి బుల్డోజర్ గుర్తు పెట్టండి..

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..**
**కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు కుంటలో ఉందని, ఆయన తమ్ముడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చరా..?**
**హైదర్‌షాకోట్‌లో మూసీ,హైడ్రా బాధితుల ఇండ్లను ఎమ్మెల్యేలు హరీశ్ రావు,సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో పరిశీలన..**



ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనులకు హస్తం గుర్తు తీసేసి బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని బీఆర్ఎస్ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైదర్‌షాకోట్‌లో మూసీ,హైడ్రా బాధితుల ఇండ్లను ఎమ్మెల్యేలు హరీశ్ రావు,సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఆదివారం పరిశీలించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు కుంటలో ఉందని, ఆయన తమ్ముడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉందని.. ముందు మీ ఇండ్లు కూల్చుకొని తర్వాత పేద ప్రజల దగ్గరికి రావాలన్నారు.మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.బాధితుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహిస్తున్నదని విమర్శించారు.ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి సారించాలని హితవు పలికారు. తెలంగాణలో ఈ బుల్డోజర్ రాజకీయాలేంటని ప్రశ్నించారు.పేదలకు ఇండ్లు లేకుండా చేయడటమే రేవంత్ లక్ష్యంగా ఉందన్నారు. అవసరమైతే బుల్డోజర్లకు అడ్డంగా ఉంటామని చెప్పారు. ధైర్యంగా ఉండాలని, ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని బాధితులకు ధైర్యం నూరిపోశారు.ఈ ప్రభుత్వం మీ ఇల్లు ముట్టుకోకుండా తామే ఒక రక్షణ కవచం లాగా నిలబడతామన్నారు. బుల్డోజర్ వచ్చినా, జేసీబీ వచ్చినా ముందు మమల్ని ఎత్తాలి తప్ప..మీ ఇళ్లను ఎత్తనిచే ప్రశ్నే లేదన్నారు.
మూసీని ఆక్రమించి భవనాలు కట్టినవారిని అడ్డుకోవట్లేదన్నారు. పెద్దల జోలికి పోవడం లేదు కానీ పేదల ఇండ్లు మాత్రం కూలగొడుతున్నారని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. పథకాలకు పైసలు లేవుకానీ పేదల ఇండ్లు కూలగొడుతారా అని విమర్శించారు.రేవంత్ రెడ్డి హిట్లర్‌లా వ్యవహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్ అందరికి ప్రజాభవన్.బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందన్నారు. అర్ధరాత్రి వచ్చినా అండగా ఉంటామన్నారు. రేవంత్ రెడ్డి మౌనం వీడి..స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మూసీపై ప్రతిపాదిన ప్రాజెక్టును విరమించుకోవాలన్నారు.గాంధీ దవాఖానలో సరైన వైద్యం అందట్లేదు.మూసీ పరీవాహకంలో నిర్మాణాలకు గతంలో ఉన్న కాంగ్రెస్,టీడీపీ ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయి.చర్యలు తీసుకోవాలనుకుంటే ఆయా ప్రభుత్వాలపై తీసుకోవాలన్నారు.

# ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయండి...

**రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేయండి ...**
**రెవెన్యూ మంత్రిని కోరిన టీజీటీఏ....**
**షామీర్ పేట్ (నల్సార్ లా యూనివర్సిటీ),**





ప్రజావినికిడి,(షామీర్ పేట్):
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదలీ చేయాలని రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేయాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) కోరింది. ఆదివారం శామీర్‌పేట్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో జరిగిన తహశీల్దార్ల ముఖాముఖిలో టీజీటీఏ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను వెంటనే కల్పించాలని టిజిటిఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు,రమేష్ పాక,సెక్రటరీ జనరల్ ఫూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, ముంతాజ్ నాయకులు మాట్లాడారు.ఎన్నికలు పూర్తయినప్పటికీ ఇంకా బదిలీలు జరుగలేదన్నారు. వెంటనే తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదలీ చేయాలన్నారు.పోలీస్ శాఖ తరహాలో రెవెన్యూ అధికారులకు కూడా వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అద్దె వాహనాలను బిల్లులతో పాటు జీపీఎఫ్,మెడికల్, ఇతర అన్ని రకాల బిల్లులను చెల్లించాలని కోరారు.అకారణంగా తహశీల్దార్లపై క్రిమినల్ కేసులు బనాయిస్తున్నారని గుర్తు చేశారు. కేసులను బనాయించే క్రమంలో కనీసం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు కూడా సమాచారం ఇవ్వడంలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి జరుగకుండా చూడాలని కోరారు.

# మూసీ మార్కింగ్ నిలిపివేత..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
మరోవైపు ఏళ్ల తరబడి ఉంటున్న తమను ఒక్కసారిగా వెళ్లమనడంపై మూసీ ప్రాంతం ప్రజలు అధికారులను నిలదీశారు. వాగ్వాదాలు, ఘర్షణలకు దిగుతుండడంతో మూసీ నదీ గర్భం (రివర్ బెడ్)లో రెవెన్యూ అధికారులు మార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపి వేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్కింగ్ నిలిపివేశారు. మరోవైపు శనివారం నిర్వాసితులతో అధికారులు చర్చలు జరిపారు.మూసీ పక్కన ఇబ్బందులు పడే కంటే..డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ప్రశాంతంగా ఉండాలని స్థానికులకు సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇంటి విలువ రూ.30లక్షలకు పైగానే ఉంటుందని చెప్పారు.వీటి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తామని,ఇందు కోసం క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను పంపిస్తున్నట్లు అధికారులు వారికి వివరించారు.సానుకూలత వ్యక్తం చేసినవారిని వెంటనే తరలించారు.కాగా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి హిమాయత్‌నగర్ మండలం వినాయక వీధి (రసూల్‌పూర), శంకర్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడారు. 151కుటుంబాలను పిల్లి గుడిసెలు, జియాగూడకు తరలిస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 55 కిలోమీటర్ల మేర మూసీ పరివాహకం ఉంది.నదీ గర్భంతోపాటు ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్లలో 12,184 అక్రమ కట్టడాలున్నట్లు గుర్తించారు. హైదరాబాద్ జిల్లాలో 1,595,మేడ్చల్‌లో 239,రంగారెడ్డిలో 332 నిర్మాణాలు నదీ గర్భంలో ఉన్నట్లు తేల్చారు.రెవెన్యూ అధికారులు గురు, శుక్రవారాల్లో హైదరాబాద్‌లో 1,485 నిర్మాణాలకు మార్కింగ్ చేశారు. జియాగూడ, నాంపల్లిలో 110 నివాసాలకు మార్కింగ్ చేయాల్సి ఉంది. అయితే ఈ పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# హైదరాబాద్ మెట్రో రెండోదశ పనులకు గ్రీన్ సిగ్నల్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పనులకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 116.2 కి.మీ. పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల కిందట ఆమోదం తెలిపారు. మరోవైపు మెట్రో రెండో దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తుది మెరుగులు దిద్దుతోంది. మ్మొత్తం రూ.32,237 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ఎస్ రెడ్డి తెలిపారు.ఈ దశలోనే కొత్తగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీకీ సైతం మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన వెల్లడించారు.
హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల్లో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మారుస్తూ కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆరాంఘర్-బెంగళూరు హైవే,కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి నూతన లైన్ ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీనిలో భాగంగా నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకూ(కారిడార్-4) 36.6 కి.మీ.మేర నూతన లైన్ నిర్మాణానికి పచ్చా జెండా ఊపింది. అలాగే శంషాబాద్ విమానాశ్రయం కారిడార్‌లో సుమారు 1.6కి.మీ. మేర భూగర్భ మెట్రో మార్గానికి సైతం ఆమోదం తెలిపింది. మరోవైపు రూ.8వేల కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసే ఫ్యూచర్ సిటీకి మెట్రో సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ఎస్ రెడ్డి వెల్లడించారు. వీటికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి..

# ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాల భర్తీ..

(మొదటి పేజి తరువాయి)



ఆదివారం కరీంనగర్‌లో 33 ఎలక్ట్రిక్ బస్సును మంత్రి పొన్నం ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,దసరా పండగ లోపు ఉద్యోగులకు బకాయిలు లేకుండా చేసే ప్రయత్నం అయితే చేస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్లుగా ఆర్టీసీలో ఉద్యోగులు,బస్సుల సంఖ్య బాగా తగ్గిపోయిందన్నారు. గతంలో కష్టాలను ఎదురుకొన్న ఆర్టీసీ ప్రస్తుతం స్వంతంగా బస్సులు కొనుగోలు చేస్తుందని చెప్పారు.కేవలం హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల కోసం 2,500 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తులో ఆర్టీసీని రక్షించే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలో డిజిల్‌తో నడిచే బస్సులను తగ్గించి.. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు నడిపాలనుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల సమయాల్లో విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులు నడిపే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్‌లో రవాణా పరంగా అన్ని సౌకర్యాలు ఉండే విదంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, మహిళల ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఇప్పటి వరకు 92 కోట్ల మంది ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని వివరించారు. రూ.3,200 కోట్ల విలువైన ఉచిత ప్రయాణాలు మహిళలకు అందించిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు.గతేడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే పథకాన్ని అమలు చేస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో పొందు పరిచింది. దీంతో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనుకున్నట్లే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ పథకాన్ని అమలు చేసింది.దీంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించింది. కర్ణాటకలో సైతం ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.అక్కడ సైతం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన విషయం విధితమే..

# ప్రజల ఆస్తులు కాపాడేందుకు ఉద్యమిస్తాం

(మొదటి పేజి తరువాయి)
భాజపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బర్కత్‌పురలోని నగర పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ జీవిత చరిత్రపై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంజయ్ మాట్లాడుతూ.. 'హైడ్రా' కూల్చివేతలపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంటే అధికారుల ద్వారా హెచ్చరికలు చేయించడం మూర?త్వమన్నారు. మాజీ సర్పంచులకు గత భారాస ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ సర్కార్ కూడా అదేతరహాలో వ్యవహరిస్తుండడం తగదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారాస, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీని దేవుడు పంపిన దూతగా అభివర్ణించారు.

# మణికొండలో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం..

## ఆట పాటలతో సందడి చేసి అభిమానులను అలరించిన గుంటూరు కారం ఫేమ్ సినీనటి శ్రీలీల.





ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాదు నగరంలోని మణికొండ లో మాంగళ్య షాపింగ్ మాల్ 22వ స్టోర్ ను సినీ నటి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ,తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు.ఈ స్టోర్ ను మణికొండ లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు.పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరంఉప్పాడ పట్టు చీరలతో పాటు,అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్,ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీలీల షాపింగ్ మాల్ లోని పట్టు,ఫాన్సీ సెక్షన్ల ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు.ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి.ఎన్.మూర్తి,కాసం నమశ్శివాయ,కాసం మల్లికార్జున్,కాసం కేదారినాథ్,కాసం శివప్రసాద్,పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 22స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు.అతి త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసం ఫణి,కాసం సాయి కృష్ణ,కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్,కార్తీక్,విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత సినీ తార శ్రీలీలను చూడడానికి ఉదయం నుండి అభిమానులు,పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు.యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది.ముందుగా శ్రీలీల గుంటూరు కారం,ధమాకా పాటలకు స్టెప్పులు వేసి అభిమానులను అలరించారు.

# సత్తార్ సార్ సంతాప సభ

**పాల్గొన్న ఎస్వీ కళాశాల పూర్వ విద్యార్థులు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి..**

**మాజీ రాజ్య సభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్,పూర్వ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ.. పూర్వ సంయుక్త కార్యదర్శి**

**సంతాప సభ కో - కన్వీనర్,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ,పాపాని శ్రీనివాస్ (టక్ శ్రీను)**









(సూర్యాపేట): సెప్టెంబర్ 29, (సిటిజన్స్):
బాపూజీ ట్యుటోరియల్స్ అధినేత దివంగత సత్తార్ సార్ యాధిలో కార్యక్రమం సూర్యాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎస్ వి కళాశాల పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొని సత్తార్ సార్ కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్వి కళాశాల పూర్వ విద్యార్థులు మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,మాజీ రాజ్య సభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్,ఎస్వీ కళాశాల విద్యార్థుల సంఘం పూర్వ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ,ఎస్వీ కళాశాల పూర్వ సంయుక్త కార్యదర్శి సంతాప సభ కో- కన్వీనర్,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ లు మాట్లాడుతూ,పదవ, ఇంటర్ లలో వేలాదిమంది విద్యార్థులకు డైరెక్ట్ ఎగ్జామినేషన్ ను వ్రాసే అవకాశాన్ని సత్తార్ సార్ కల్పించి వారి జీవితాలకు వెలుగు నింపారని కొనియాడారు.1978 రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు లేక చదువును మధ్యలో మానేసిన వారందరికీ డైరెక్ట్ గా పదవ తరగతి,ఇంటర్ పరీక్షలు రాయించి ఈరోజుల్లో విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన ఘనత సత్తార్ సార్ కే దక్కుతుందని అన్నారు.సత్తార్ సార్ డబ్బు మీద యావలేని నిజాయితీపరుడు, నిరాడంబరుడు అని వారు కొనియాడారు. అనంతరం వారు సత్తార్ సార్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి కళాశాల పూర్వ విద్యార్థులు గోపగాని వెంకటనారాయణ, ఉప్పు సత్యనారాయణ, పాపాని శ్రీనివాస్ (టక్ శ్రీను),బూర రాములు గౌడ్,పొడి శెట్టి శ్రీనివాస్ గౌడ్, గుంటూరు రవి,దారం శ్రీనివాసులు,ఓరుగంటి చంద్రశేఖర్,గుంటూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయండి...

**రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేయండి ...**
**రెవెన్యూ మంత్రిని కోరిన టీజీటీఏ....**
**షామీర్ పేట్ (నల్సార్ లా యూనివర్సిటీ),**





ప్రజావినికిడి,(షామీర్ పేట్):
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేయాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) కోరింది. ఆదివారం శామీర్‌పేట్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో జరిగిన తహశీల్దార్ల ముఖాముఖిలో టీజీటీఏ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను వెంటనే కల్పించాలని టిజిటిఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు,రమేష్ పాక,సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, ముంతాజ్ నాయకులు మాట్లాడారు.ఎన్నికలు పూర్తయినప్పటికీ ఇంకా బదిలీలు జరుగలేదన్నారు. వెంటనే తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలన్నారు.పోలీస్ శాఖ తరహాలో రెవెన్యూ అధికారులకు కూడా వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అద్దె వాహనాలను బిల్లులతో పాటు జీపీఎఫ్,మెడికల్, ఇతర అన్ని రకాల బిల్లులను చెల్లించాలని కోరారు.అకారణంగా తహశీల్దార్లపై క్రిమినల్ కేసులు బనాయిస్తున్నారని గుర్తు చేశారు. కేసులను బనాయించే క్రమంలో కనీసం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు కూడా సమాచారం ఇవ్వడంలేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి జరుగకుండా చూడాలని కోరారు.

# షాపూర్ నగర్ లో యోగా సెంటర్ ను ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం 129 డివిజన్ షాపూర్ నగర్ లో ది స్కూల్ ఎదురుగా యోగ సెంటర్ ని ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.అనంతరం అనారోగ్యం తో ఇంటిలో విశ్రాంతి తీసుకున్న జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి ని పరామర్శించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

# బుల్డోజర్లను అడ్డుకునేందుకు న్యాయపోరాటం

(మొదటి పేజి తరువాయి)
రాష్ట్రంలో ఉన్న సమస్యలను వదిలేసి పేదవాడి ఉసురుపోసుకుంటున్నాడన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ఇవ్వని హామీల కోసం ఉత్సాహం చూపడం సరికాదన్నారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఎవ్వరు కూడా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవద్దని అవసరమైతే తామే రక్షణ కవచంగా మీముందుంటామన్నారు. బుల్డోజర్‌లు వచ్చిన త మను దాటుకున్నాకే మీ వద్దకు రావాలన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ఇప్పటికే హైడ్రా పుణ్యమా అని ముగ్గురు చనిపోయారన్నారు. అనంతరం బాధితులు ఇండ్ల నిర్మాణాల కోసం సంబంధిత శాఖల దగ్గర తీసుకు న్న అనుమతుల పత్రాలను చూపించగా 1994లో సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హ యాంలో లే అవుట్ కోసం అన్ని అనుమతులు తీసుకు ని, అనంతరం అందులో ప్లాటింగ్ చేశారన్నారు. అందు లో ప్లాట్లు కొన్న వారు ప్రభుత్వానికి చట్టబద్ధంగా ట్యాక్స్ చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఇంటి నిర్మాణం కో సం మున్సిపల్ శాఖ ద్వారా అనుమతులు, కరెంట్, నల్లా బిల్లు, ఇంటి నిర్మాణం అనంతరం యుటిలైజేషన్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి అన్ని రకాలుగా పన్నులు కట్టించుకొని అనుమతులు తీసుకుని ఇండ్లు నిర్మించుకున్నాక, తీరా ఇప్పుడు ఆ లేఅవుట్లు బఫర్ జోన్‌లో, ఎఫ్‌టిఎల్ లో ఉందని నిర్ధాక్షిణంగా అమాయక ప్రజల ఇండ్లు కూల్చివేస్తామంటే సహించబోమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలకు పేదలను బలిచేయవద్దన్నారు.ఇందిరమ్మ పాలన అని గొప్పలు చెప్పటం కాదని ఇందిరమ్మ పాలన అంటే గరీబీకు అటావ్ అన్నారు. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ పాలన అంటే గరీబోంకు అటావో అన్న చందంగా మారిందన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ అందించేది ఇందిరమ్మ పాలన కానీ పేదలను ఇబ్బందులకు గురిచేయటం ఇందిరమ్మ పాలన కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే హస్తం గుర్తు కాని ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆపన్నహస్తం అందించేది బదులు పేద ప్రజల నెత్తిపైన భస్మాసుర హస్తాన్ని సంధిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ని త్యం పదే పదే బుల్డోజర్ రాజ్య నహీచలేగా అని హితవుపలకటం కాదని ప్రస్తుతం తెలంగాణలో రేవంత్‌రెడ్డి గుం డాల రాజ్యంలో బుల్డోజర్ పాలన నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ హ స్తం గుర్తును తీసివేసి బుల్డోజర్ గుర్తును పెట్టుకోవాలన్నా రు. సామాన్య ప్రజలు, దేశంకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడిన సైనికులు సైతం పైసా పైసా కూడబెట్టుకుని 20ఏళ్ల క్రితం ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకుంటే, నేడు వారి ఇండ్ల ను కాపాడుకోవటం కోసం పోరాడుతున్న దుస్థితి నెలకొందన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే

## కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుంది

(మొదటి పేజి తరువాయి)
మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తామని అన్నారు. మనమంతా కలిసి రాష్ట్ర మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సాధికారత గల భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సుధారెడ్డికి సిఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పింక్ పవర్ 5కె, 10కె రన్‌లో గెలుపొందిన వారికి సిఎం రేవంత్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పిఎసి ఛైర్మన్ అరికపూడిగాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.మారథాన్‌లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు : ఎం.ఇ.ఐ.ఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 3,5,10కిలో మీటర్ల మారథాన్‌లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రన్ నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. యువత ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంది.

# హామీలు అమలు చేయాలని నేడు రైతు దీక్ష

## భాజపా శాసనసభాపక్షనేత మహేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్ ప్రజావినికిడి,:
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర రైతాంగాన్ని ప్రభుత్వం మోసం చేస్తోందని..దీనికి నిరసనగా సోమవారం 24 గంటల రైతు దీక్ష చేపడుతున్నట్లు భాజపా శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ దీక్షలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే రైతుదీక్ష లక్ష్యమన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సీఎం మాటలు చూస్తే ఇచ్చిన హామీలు అమలు చేసేలా కనబడటంలేదన్నారు. రైతులను అప్పుల ఊబి నుంచి తీసుకువచ్చేందుకే దీక్ష చేస్తున్నామన్నారు. ఈ దీక్షలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ప్రభుత్వ పరిహారం.. బ్యాంకుల పాలు

**విజయవాడ :** బుడమేరు వరదల్లో సర్వం కోల్పోయిన బాధితుల్ని ఆదుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటిస్తే అది కాస్త బ్యాంకుల పాలవుతోంది. గత రెండ్రోజులుగా ఏపీ ప్రభుత్వం ఆధార్ కార్డుతో లింకైన బ్యాంకు ఖాతాలకు పరిహారాన్ని చెల్లిస్తోంది. ఈ క్రమంలో కొందరు వరద బాధితుల పరిహారాన్ని బ్యాంకులు తమ పాత బాకీల్లో జమ చేసుకుంటున్నాయి. మైనస్ అకౌంట్లలోఉన్న నగదును బ్యాంకులు మళ్లించుకుంటుండంతో బాధితులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వరద బాధితుల నష్టం గణించినపుడు ఇచ్చిన బ్యాంకు అకౌంట్ ఒకటైతే ఆ ఇంట్లో ఎవరి అకౌంట్లో మైనస్ ఖాతా ఉంటే ఆ ఖాతాలకు నగదు బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంట్లో బాధితులు లబోదిబోమంటున్నారు. కుటుంబంలో డిబిటి మ్యాపింగ్ ఉన్న ఖాతాలకు పరిహారం జమ చేస్తున్నట్టు బ్యాంకులు చెబుతున్నాయి. కొందరికి ఇనాక్టివ్ ఖాతాలు, ఆధార్ కేవైసీ కానీ ఖాతాలకు కూడా పరిహారం జమైన ఉదంతాలు వెలుగు చూశాయి. బుడమేరు వరదల్లో ముంపుకు గురైన బాధితులకు పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ఈ క్రమంలో పలు జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఈ మొత్తాన్ని పాతబకాయిలు, మైనస్ అకౌంట్లలో జమ చేసుకుంటున్నాయి. బుధవారం నుంచి నగదు చెల్లింపులు మొదలు కావడంతో లబ్దిదారులు బ్యాంకులకు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో ఆ ఖాతాల్లో నగదు పడినా వెంటనే బ్యాంకులకు ఆటోమెటిక్ డెబిట్ కావడంతో తామేమి చేయలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు.సర్వం కోల్పోయిన బాధితులకు పరిహారం అందకుండా బ్యాంకులు చేయడంపై బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నగదు రాకపోవడంతో బ్యాంకుల వద్ద బాధితులు ఉసురుమంటూ వెనుదిరుగుతున్నారు.ఆధార్ బేస్డ్ పేమెంట్స్ పద్ధతిలో ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పరిహారాన్ని ఏపీ ప్రభుత్వం చెల్లించింది. పరిహారం నగదు విషయంలో బ్యాంకులకు సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తాయి. కెనరా బ్యాంకు ఖాతాదారులకు ఈ సమస్యలు ఎక్కువగా ఎదురైనట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.బుడమేరు వరద బాధితులకు పరిహారం చెల్లింపు కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి దాదాపు 536.28కోట్ల రూపాయల పరిహారాన్ని ముంపు బాధితుల ఖాతాలకు ఆధార్ బేస్డ్ చెల్లింపుల ద్వారా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టారు. గురువారం సాయంత్రానికి మొత్తం 3,71, 302మందికి పరిహారం చెల్లింపుకు ఏర్పాట్లు చేసినట్టు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా హిందుస్తాన్ టైమ్స్‌కు



తెలిపారు.మరో రూ.10.69కోట్ల రుపాయల చెల్లింపులు సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయన్నారు. 16668మంది బాధితులకు టెక్నికల్ ఇష్యూస్ వల్ల పరిహారం చెల్లింపు జరక బ్యాంకు ఖాతాలకు తిరిగి వచ్చాయని వివరించారు. మొత్తం 3,54,634మంది బాధితులకు రూ. 525.59కోట్ల రుపాయల్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. మిగిలిన వారికి కూడా చెల్లింపులు కొనసాగుతాయని వివరించారు. నగరంలోని వివిధ దశల్లో చేపట్టిన వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు పరిహారం అవసరం లేదని పేర్కొన్నాయి. ఇలాంటి కుటుంబాలు దాదాపు 80వేల వరకు ఉండొచ్చని సిఎంఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వరదల్లో ప్రధానంగా ఒక అంతస్తులోపు మాత్రమే నివాసాలు ఉన్న వారికి ఎక్కువ నష్టం వాటిల్లింది. రెండో అంతస్తు ఉన్న వారికి వరద ముంపుకు గురి కాలేదు. మొదటి అంతస్తులోపు ఉన్న వారికి రూ.25వేలు, మొదటి అంతస్తు ఆపై ఉన్న వారికి రూ.10వేల పరిహారం ప్రభుత్వం ప్రకటించింది. ద్విచక్ర వాహనానికి రూ.3వేలు, ఆటోకు రూ.10వేలు చెల్లించారు. దుకాణాలు, పశువులు, కోళ్లు ఇలా అన్నింటికి లెక్క కట్టి పరిహారం చెల్లించారు. వరద నష్టం గణనలో పలు కుటుంబాలు తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పరిహారం అవసరం లేదని పేర్కొనడాన్ని అధికారులు గుర్తించారు. ఇలాంటి కుటుంబాలు 80వేల వరకు ఉండొచ్చని, వరద నష్టం చెల్లింపు పూర్తైన తర్వాత పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

**రుణాలు కింద జమవద్దు : కలెక్టర్**

లబ్దిదారులు బ్యాంకుల నుంచి ఇప్పటికే ఏవిధమైన రుణాలునైనా తీసుకొని ఉంటే జమచేసిన ఆర్థిక సహాయాన్ని రుణం కింద జమచేసుకోవద్దని సూచించారు. సర్వం కోల్పోయి ఎన్నో ఆర్థిక మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో బ్యాంకుల భాగస్వామ్యం అవసరమన్నారు. జమచేసిన సొమ్ము ఆటోమేటిక్‌గా రుణ తిరిగి చెల్లింపు కింద కట్ అయినట్లు గుర్తిస్తే ఆయా బ్యాంకు అధికారులు లబ్దిదారులకు సమాచారమందించాలన్నారు. తిరిగి వారికి నగదు రూపంలో ఆర్థిక సహకారాన్ని అందించి వారు ఇబ్బందుల నుంచి బయటపడేయడంలో సహకరించాలని కలెక్టర్ సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. దీనిపై కలెక్టర్ సూచనలను పరిగణనలోకి తీసుకొని తప్పనిసరిగా ఆర్థిక సహాయం బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకర్లు చెప్పారు. లబ్దిదారులకు సహకరించడంలో బ్యాంకర్లు ముందుంటామని తెలిపారు

## వరద సాయం పట్టని కేంద్రం



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌ను వరదలు ముంచెత్తుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వరద సాయం అందించడంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందంటూ తప్పుపట్టారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తర బెంగాల్‌లో ఆదివారం పర్యటించేందుకు బయలు దేరుతూ మీడియాతో మమతా బెనర్జీ మాట్లాడారు. ''కేంద్రం చేసిందేమీ లేదు, ఉత్తర బెంగాల్ మొత్తం జలదిగ్బంధంలో ఉంది. పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు అక్కడకు వెళ్తున్నాను. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తారు, ఆ తర్వాత కనిపించరు. '' అంటూ కేంద్రంపై సీఎం మండిపడ్డారు. నేపాల్ నుంచి విడుదలైన 5 లక్షల క్యూసెక్కుల కోసీ నదీ జలాలతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు జలవిలయంలో చిక్కుకున్నాయని ఆరోపించారు. కూచ్ బెహర్, జల్పాయిగురి తదితర జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని చెప్పారు. దక్షిణ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో తాను పర్యటించానని, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో కేంద్రం విఫలం కావడంతో బెంగాల్‌లోని పలు జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయని ఆరోపించారు. దీనికి డీవీసీనే బాధ్యత వహించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, రాష్ట్ర యంత్రాంగం సహాయక కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటోందని చెప్పారు. చీఫ్ సెక్రటరీని నార్త్ బెంగాల్‌కు పంపామని, అక్కడి ప్రజలందర్నీ శనివారం రాత్రి సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. తాను కూడా అక్కడకు చేరుకుని అధికారులతో సమీక్ష జరిగిన తర్వాత మరింత సమాచారాన్ని తెలియజేస్తానన్నారు.

## నేపాల్‌లో వరదలు.. 112 మంది మృతి

భారీ వర్షాలతో నేపాల్ వణికిపోతోంది.. నదులు ఉప్పొంగి గ్రామాలు, పట్టణాలను ముంచేశాయి. దేశ రాజధాని ఖాట్మండులో పలు కాలనీలు జలమయంగా మారాయి. వరదలు ముంచెత్తడం, కొండచరియలు విరిగిపడడంతో 24 గంటల వ్యవధిలోనే 112 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికి పైగా గాయపడగా.. 68 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఒక్కరోజే నేపాల్ లో రికార్డు వర్షపాతం నమోదైంది. గడిచిన 54 ఏళ్లలో ఎన్నడూ కురవనంత వర్షం ఒక్కరోజే కురిసిందని అధికారులు చెప్పారు. ఏకంగా 323 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. వర్షాలు, వరదలకు దేశవ్యాప్తంగా 4.12 లక్షల ఇళ్లు ప్రభావితం అయ్యాయని వివరించారు. ఖాట్మండు చుట్టుపక్కల ప్రాంతాల్లోని నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని తెలిపారు. వరదలకు పలు ఇళ్లు కూలిపోగా రహదారులు కొట్టుకుపోయాయని చెప్పారు. వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## 8 మంది రెబల్స్‌పై బీజేపీ వేటు



**ఛండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రెబల్స్ బెడద బీజేపీకి సైతం తప్పలేదు. ఎనిమిది మంది తిరుగుబాటు నేతలను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు బీజేపీ ఆదివారంనాడు ప్రకటించింది. వీరిలో ఇద్దరు మాజీ మంత్రులు కూడా ఉన్నారు. అక్టోబర్ 5న జరుగనున్న ఎన్నికల్లో వీరంతా స్వంతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగడంతో పార్టీ ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఆరేళ్ల పాటు వీరిని పార్టీ నుంచి బరిష్కరిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మోహన్ లాల్ బదోలి ప్రకటించారు. తక్షణం ఆ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. పార్టీ బహిష్కరణ వేటుపడిన మాజీ మంత్రుల్లో రంజిత్ చౌతాలా, సందీప్ గార్గ్ ఉన్నారు. తనకు టిక్కెట్ నిరాకరించడంతో రంజిత్ చౌతాలా పార్టీని విడిచిపెట్టగా, ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనిపై సందీప్ గార్గే పోటీకి దిగడంతో ఆయనపై వేటుపడింది. తక్కిన వారిలో అస్సాంథ్ సీటులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన రామ్ శర్మ, గనౌర్ నుంచి పోటీలో ఉన్న దేవేందర్ కద్యాన్, సఫిడో నుంచి బరిలో ఉన్న మాజీ మంత్రి బచన్ సింగ్ ఆర్య, మెహం నుంచి పోటీ చేస్తున్న రాధా అహ్లావత్, గురుగావ్ నుంచి పోటీ పడుతున్న నవీన్ గోయెల్, హథిన్ నుంచి పోటీలో ఉన్న కెహర్ సింగ్ రావత్ ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వివిధ పార్టీల విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 5వ తేదీకి ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. హర్యానాతో పాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న ప్రకటిస్తారు.

## 'కుంభమేళాలో భారీగా గంజాయి సేవిస్తారు'.. గంజాయిని చట్టబద్ధం చేయాలన్న ఎంపీపై కేసు



లక్నో: ఒక ఎంపీ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కుంభమేళాలో భారీగా గంజాయి సేవిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయిని చట్టబద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ ఎంపీపై కేసు నమోదైంది. (%ఝుంవ ాాస్త్రుఅఅర్ ్రా వీూ%) ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన ఘాజీపూర్ ఎంపీ అఫ్జల్ అన్సారీ ఇటీవల మీడియాతో మాట్లాడారు. కుంభమేళాలో పెద్ద మొత్తంలో గంజాయి సేవిస్తారని తెలిపారు. గంజాయితో నిండిన గూడ్స్ రైలు మొత్తం కూడా కుంభమేళాకు సరిపోదని ఎద్దేవా చేశారు. మతపరమైన కార్యక్రమాలు, పండుగల సమయాల్లో గంజాయిని 'ప్రసాదం'గాను వినియోగిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయిని చట్టబద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, ఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీ వ్యాఖ్యలపై సాధువులు, హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలో ఘాజీపూర్ పోలీసులు స్పందించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సంబంధిత సెక్షన్ల కింద ఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీపై కేసు నమోదు చేశారు.

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాజీనామా చేయాలి : కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ డిమాండ్



ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. బాండ్ల పేరుతో స్కామ్ జరిగిందన్న ఆరోపణలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై కేసు నమోదైంది. ఈ క్రమంలో అధికార పార్టీపై కాంగ్రెస్ మరోసారి విరుచుకుపడింది. ప్రజాస్వామ్యాన్ని నిర్వీరం చేసినందుకు ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్ ద్వారా మొత్తం ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌పై విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా డబ్బు వసూలు చేసేందుకు నాలుగు పద్ధతులను బీజేపీ ఉపయోగిస్తోందని కాంగ్రెస్ నేతలు అభిషేక్ సింఘ్వీ ఆరోపించారు. గతేదాది కాలంలో మీడియా ఎలక్టోరల్ బాండ్లపై అనేక కథనాలు, పేర్లను ప్రచురించాయని తెలిపారు. చాలా కేసుల్లో మొదటి దర్యాప్తు సంస్థలు కంపెనీలపై దాడులు చేశాయని.. ఆ తర్వాత ఆయా కంపెనీలు చాలా ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేశాయన్నారు. బాండ్ల కొనుగోలు తర్వాత కేసుల దర్యాప్తు వేగం మందగించినట్లు కనిపించిందని ఆరోపించారు. రూ.100కోట్ల మూలధనం లేని కంపెనీలు రూ.500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయడం చూశామన్నారు. ఎలక్టోరల్ బాండ్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే నాలుగో అంశం సింఘ్వీ అన్నారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనే నిబంధన ఉందని.. కేసు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించిందన్నారు. ఇదిలా ఉండగా.. శనివారం బెంగళూరు కోర్టు ఆదేశాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల విషయంలో నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురిపై కేసు నమోదైంది. ఈడీ అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి బీజేపీ నేతల పేర్లు సైతం ఉన్నారు. ఈ 384, 120బీ, 34 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో కర్ణాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆ పార్టీ నేత నళిన్ కుమార్ కటీల్ పేర్లు ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల ముసుగులో దోపిడీకి పాల్పడ్డారని, రూ.8వేలకోట్లకు పైగా వసూలు చేశారని జనాధికార సంఘర్ష్ పరిషత్ కో చైర్మన్ ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఫిర్యాదు చేశారు. ఈడీ అధికారుల మద్దతుతోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రయోజనాల కోసం వేలకోట్లు దోపిడీ చేసినట్లు ఆయన ఆరోపించారు.

## అలా చేసుంటే.. పాక్‌కు పెద్ద ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేవాళ్లం



**శ్రీనగర్:** పాకిస్థాన్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూఢిల్లీతో పాక్ సత్సంబంధాలు కొనసాగించి ఉంటే బెయిల్‌అవుట్ ప్యాకేజీ కింద అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి ఇస్లామాబాద్ కోరినదాని కంటే పెద్ద ఆర్థిక ప్యాకేజీని ఇండియా ఇచ్చి ఉండేదని అన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండిపోర జిల్లాలోని గురేజ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మనం మిత్రులను మార్చగలం కానీ పొరుగువారిని మార్చలేం" అని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రాజ్‌నాథ్ ప్రస్తావిస్తూ, పాక్ సరైన సంబంధాలు కొనసాగించి ఉంటే ఐఎంఎఫ్ కంటే మనమే ఎక్కువ మొత్తంలో ప్యాకేజీ ఇచ్చి ఉండేవాళ్లమని అన్నారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఇస్తుంటే, పాకిస్థాన్ మాత్రం చాలాకాలంగా ఆర్థిక సాయాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. సొంతగడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీని నడిపేందుకు ఇతర దేశాల నుంచి పాకిస్థాన్ డబ్బులు కోరుతోందన్నారు.

"టెర్రరిజంపై ఎప్పుడు విచారణ జరిపినా అందులో పాక్ ప్రమేయం కనబడుతూనే ఉంది. ఉగ్ర శిబిరాలను ఆపేయాలని అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పాక్‌కు చెప్పిచూసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. 370వ అధికరణ రద్దుతో ఆశాభంగం కలిగిన పాక్ ఉగ్రవాదాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు సాగిస్తోంది. ఇక్కడ ప్రజాస్వామ్యం వెళ్లూనుకోవడం ఆ దేశానికి ఇష్టం లేదు. కానీ సొంతగడ్డపైనే పాక్‌కు గుణపాఠం చెప్పగలిగే సత్తా ఇండియాకు ఉంది. పాకిస్థాన్‌లోని ఎవరైనా ఇండియాపై దాడికి తలబడితే సరిహద్దులు దాటి మరీ స్పందిస్తా" అని రాజ్‌నాథ్ తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్టు "మానవత్వం, ప్రజాస్వామ్యం, కశ్మీర్ ప్రజల గుర్తింపు"ను సాధించగలిగితే కశ్మీర్ తిరిగి భూతల స్వర్గం అవుతుందని అన్నారు.

## కొత్త పార్టీ నాయకుడెవరనే దానిపై ప్రశాంత్ కిషోర్ ట్విస్ట్




**పాట్నా:** జన్ సురాజ్ నేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కొత్త పార్టీ పేరు, నాయకత్వం తదితర వివరాలను అక్టోబర్ 2వ తేదీన ప్రకటిస్తామని తెలిపారు. 2022 అక్టోబర్ 2న 'జన్ సురాజ్' పేరుతో ఆయన ప్రారంభించిన యాత్ర రెండేళ్ల పూర్తి చేసుకోనున్న సందర్భంగా పాట్నాలో ఆదివారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధం కావాలని సూచించారు.

**నాయకుడిని కావాలని ఎన్నడూ అనుకోలేదు...**

కొత్త పార్టీకి తాను నాయకుడిని కాదని, అలా ఉండాలని తాను ఎన్నడూ అనుకోలేదని ప్రశాంత్ కిషోర్ మరో ట్విస్ట్ ఇచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి ఇదే సరైన తరుణమని అన్నారు. 2022 మే 5న జన్ సురాజ్ జర్నీ మొదలవుతోందని తాను ప్రకటించానని, మూడు ప్రధాన ఉద్దేశాలతో జన్ సురాజ్ యాత్ర చేపట్టడం, దాని గురించి చర్చించడం జరిగిందని అన్నారు. 2.5 ఏళ్ల పాటు సాగిన ప్రయాణం అక్టోబర్ 2వ తేదీన కీలక మైలురాయికి చేరుకోనుందన్నారు. ఇంతవరకూ సాగించిన ప్రయత్నాల ఫలితంగా జన్ సురాజ్ అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీగా అవతరించనుందని తెలిపారు.

**3 ప్రధాన లక్ష్యాలివే..**

జన్ సురాజ్ యాత్రను తాను 3 ప్రధాన లక్ష్యాలతో చేపట్టి ప్రజల వద్దకు తీసుకువెళ్లినట్టు ప్రశాంత్ కిషోర్ చెప్పారు. రాష్ట్ర ప్రజలు, వారి చిన్నారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడం మొదటిదని, ఇందుకోసం గ్రామగ్రామానికి వెళ్లి వారిని చైతన్యవంతులను చేశామని చెప్పారు. తప్పుదారి పట్టించే నేతలకు ఓటు వేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించడం రెండో ఉద్దేశమన్నారు. బీహార్ ప్రగతికి పనిచేయడం మూడో ఉద్దేశమని చెప్పారు. విద్య, వ్యవసాయం, ఉద్యోగితపై దృష్టి పెట్టి 8,500 పంచాయితీల అభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం ద్వారా టాప్-10 రాష్ట్రాల్లో బీహార్ నిలిచేలా చేయాలనేది తమ ఉద్దేశమని చెప్పారు. ఈ మూడు ఉద్దేశాలతో 2022 అక్టోబర్ 2న వెస్ట్ చంపరాన్‌లోని గాంధీ ఆశ్రమం నుంచి తమ యాత్ర ప్రారంభించామని, ఇందుకోసం ఇన్ని కిలోమీటర్లు తిరగాలని కానీ, ఇన్ని రోజులు పర్యటించాలని కానీ తాను అనుకోలేదని చెప్పారు. తమ లక్ష్య సాధనలో భాగంగా బీహార్‌లోని 60 శాతం ప్రాంతాల్లో పర్యటించామని, తదుపరి యాత్ర కూడా కొనసాగుతుందని తెలిపారు.



# హరిహర వీరమల్లు' కోసం పాట పాడబోతున్న పవన్ కళ్యాణ్.?

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం మళ్లీ మొదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విజయవాడలో శరవేగంగా జరుపుకుంటుంది. అలాగే మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.ఈ మూవీలో పవన్ కళ్యాణ్ ఒక పాట పాడినట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఈ పాటకు సంబంధించిన షూటింగ్‌ను కూడా కంప్లీట్ చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ పాటను దీపావళి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై ప్రకటన రావాల్సి ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ ఖుషి, తమ్ముడు, జానీ, గుడుంబా శంకర్, పంజా, అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి వంటి సినిమాల్లో పాట పాడి అలరించారు. అయితే హరిహర వీరమల్లు సినిమా కోసం కూడా పాట పాడుతుండడంతో ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# బాక్సాఫీస్ వద్ద 'దేవర' ర్యాంపేజ్

## రెండు రోజుల్లో రూ. 243 కోట్లు..

ఎన్టీఆర్ కథానాయకుడిగా, కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం దేవర. ఆరేండ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా రావడంతో అటు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా మొదటిరోజే నుంచే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది.వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు కూడా అదే జోరును చూపించింది. రెండో రోజు ఏకంగా రూ.71 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో రెండు రోజుల్లో రూ.243 కోట్లు వసూళ్లను సాధించింది. ఈరోజు అదివారం హాలీడే కావడం దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.




# జాన్వీకపూర్ అలా చేసిందేమిటి?

సినిమాలో పాత్రలు స్ట్రాంగ్‌గా వుంటే.. వాటి ఔచిత్యంలో క్లారిటీ వుంటే ఆ పాత్రలు వెండితెరపై బాగా పండుతాయి. అలాంటి క్యారెక్టర్స్ అందరికి చిరకాలం గుర్తుండిపోతాయి. అందుకే పాత్రల సృష్టి విషయంలో దర్శకులు శ్రద్ధ పెడుతుంటారు. పాత్రలు శక్తివంతంగా వుంటే.. ఆ సినిమా విజయంలో కూడా అవి కీలక భూమిక పోషిస్తాయి. ఇక వివరాల్లోకి వెళితే.. ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన చిత్రం జనతా గ్యారేజ్. ఈ చిత్రం సాధించిన విజయం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే తాజాగా ఈ ఇద్దరి కలయికలో రూపొందిన మరో చిత్రం 'దేవర'. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో నటించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదలైన సంగతి అందరికి విదితమే. ఈ చిత్రానికి మంచి టాకే వచ్చింది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎన్టీఆర్ అభినయానికి, ఆయన అభిమానులు ఫిదా అవుతున్నారు. ఈ చిత్రం మంచి ఓపెనింగ్స్‌ను సాధించింది. రెండు తెలుగు రాష్ట్రల్లోనే కాకుండా విదేశాల్లో కూడా రికార్డుల కలెక్షన్లను సాధిస్తోంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ నటించిన దేవర, వర పాత్రలు కూడా అందర్ని ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండు పాత్రలు కూడా ఎంతో శక్తివంతంగా వున్నాయి. కాగా ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ప్రముఖ నటి శ్రీదేవి తనయురాలు జాన్వీ కపూర్ పాత్రపై కామెంట్స్ వినపడుతున్నాయి. తంగం పాత్రలో కనిపించిన జాన్వీ పాత్ర నిడివి చాలా తక్కువ వుందని, కేవలం గ్లామర్ కోసమే జాన్వీని తీసుకున్నట్లుగా కనిపించిందని, ఆమెలోని నటనను కొరటాల వాడుకోలేదని విమర్శలు వస్తున్నాయి. తంగం పాత్రతో చెప్పించిన డైలాగులు కూడా అంతగా యాప్ట్‌గా లేవని అంటున్నారు సినీ జనాలు. తంగం పాత్రపై శ్రద్ధ పెట్టి, ఆ పాత్రను కూడా ఆకర్షణీయంగా డిజైన్ చేస్తే సినిమాకు ప్లస్ అయ్యేందని అంటున్నారు రివ్యూవర్స్. జాన్వీ కూడా ఈ విషయంలో కాస్త ఇంట్రెస్ట్ చూపాలని అంటున్నారు ఆమె అభిమానులు.





# ఏం మాయని సాంగ్‌కు సూపర్ రెస్పాన్స్

అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'రాచరికం' . అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన అప్సరా రాణ స్పెషల్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.ఇటీవలే ఈ చిత్రం నుంచి ఏం మాయని మాయని మాయని మంత్రం చేశావే.. అంటూ సాగుతున్న ఈ పాటలో అప్సరా రాణి రొమాంటిక్ లుక్‌తో మాయ చేస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది. వెంగీ రాస్తూ.. సంగీతం అందించిన ఈ పాటను హరిచరణ్ పాడాడు. ఈశ్వర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో అప్సరా రాణి సంప్రదాయ కుటుంబానికి చెందిన అమ్మాయిగా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్ థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# విశ్వక్‌సేన్ వరుస సినిమాలు ఒప్పుకోవడానికి ఇదే రీజన్

తెలుగు సినీ పరిశ్రమలో ఎటువంటి నేపథ్యం లేకుండా దూసుకొచ్చిన యువ క్రేజీ కథానాయకుల్లో విశ్వక్‌సేన్ ఒకరు. ఫలక్‌నామా దాస్, ఈ నగరానికి ఏమైంది, హిట్ చిత్రాలతో కుర్రకారులో మంచి ఇమేజ్‌ను పెంచుకున్నాడు ఈ అగ్రెసివ్ హీరో. తన ప్రతి చిత్రం ప్రమోషన్స్ టైమ్‌లో ఏదో ఒక మ్యాజిక్ చేసి సినిమాకు మంచి బజ్‌ను తెచ్చిపెట్టుకోవడం ఈ హీరోలో వున్న మరో ప్రత్యేకత. ఇటీవల సరైన కమర్షియల్ హిట్ లేక సతమతమవుతున్నాడు విశ్వక్. అయినా కూడా విశ్వక్‌సేన్ మార్కెట్‌కు వచ్చిన ఢోకా ఏమీ లేదు. ఆల్‌మోస్ట్ తన పారితోషికాన్ని డబుల్ చేసి మరి నిర్మాతల దగ్గర వసూలు చేస్తున్నాడు. అంతేకాదు ఇప్పుడున్న పాపులారిటీని, క్రేజ్‌ను క్యాష్ చేసుకునే పనిలో వున్నాడు విశ్వక్, ప్రస్తుతం ఈ యువ హీరో మెకానిక్ రాకీ అనే చిత్రంతో పాటు లైలా అనే సినిమాను చేస్తున్నాడు. ఈ చిత్రాలతో పాటు మరో మూడు సినిమాలు వరుసగా అంగీకరించాడు. అంతేకాదు ఈ సినిమాలన్నీ వచ్చే సంవత్సర పూర్తయ్యే లోపు పూర్తిచేసి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇదంతా విశ్వక్ తన బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకునే ప్రణాళిక అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సక్సెస్, పాపులారిటీ వున్నప్పుడు నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనేది విశ్వక్ ప్లాన్. ఎందుకంటే వన్స్ చరిష్మా, సక్సెస్ లేకపోతే సినీ పరిశ్రమలో పట్టించుకునే నాథుడే వుండడు. సో%గౌ% ఏది ఏమైనా విశ్వక్‌ది తెలివైన నిర్ణయమే అంటున్నారు సినీ వర్గాలు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613